ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 17.08.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో పౌరుల మధ్య, పార్టీల మధ్య ఎలాంటి వివక్షను భారత ఎన్నికల సంఘం ప్రదర్శించదని ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు.

2. రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తయి నీటి కేటాయింపులు జరిగాకే మిగులు జలాల అంశాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

3. రాష్ట్రంలో కోర్టులపై భారం తగ్గించడానికి మధ్య వర్తిత్వం, రాజీ పద్ధతుల ద్వారా కేసులను సత్వరం పరిష్కరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సామ్ కోషి సూచించారు.

4. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వల్ల రాగల 24 గంటల్లో భద్రాద్రీ కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలియజేసింది.

## EC BRIEFING

దేశంలో 18 ఏళ్లు నిండిన అర్హులైన పౌరులందరికి ఓటు వేసే హక్కు ఉందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. ఓటు హక్కు కోసం ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం పౌరుల మధ్య, పార్టీల మధ్య

ఎలాంటి వివక్షను ప్రదర్శించదని సీఈసి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘంపై కొందరు ఉద్దేశ్య పూర్వకంగా దుస్ప్రచారం చేయడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. అన్ని పార్టీలను, వ్యక్తులను తాము సమానంగానే పరిగణిస్తామని, ఎలాంటి వివక్షను ప్రదర్శించమని జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు.

బైట్ ... జ్ఞానేష్ కుమార్

NSD

**ఉప ముఖ్యమంత్రి**

రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తయి నీటి కేటాయింపులు జరిగాకే మిగులు జలాల అంశాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విశాఖపట్నంలో స్టాప్ ఓట్ చోరి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల కంటే తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు నదీ జలాల వాటాను నిర్ణయించిన తర్వాతే కొత్త ప్రాజక్టులు నిర్మించుకోవడం మంచిదని, లేదంటే కేటాయింపుల్లో సమస్య తలెత్తి సంక్షోభం వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ సాధించింది నీటి హక్కుల వినియోగం కోసమేనని, ఈ విషయంలో తెలంగాణకే తమ తొలి ప్రాధాన్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

డెస్క్

**సర్వేయర్లు**

రాష్ట్రంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు రేపటి నుంచి రెండవ విడత శిక్షణ శిబిరాలను నిర్వహిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. 23 జిల్లాల కేంద్రాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, రేపు ఉదయం 10 గంటల లోపు లైసెన్స్ డ్ సర్వేయర్లు తమ పేర్లను శిబిరంలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అక్టోబర్ 2 నుంచి వీరి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలియజేశారు.

డెస్క్

**సర్వాయి పాపన్న - బండి సంజయ్**

సామాన్య కుటుంబంలో పుట్టి నాటి మొఘల్ చక్రవర్తులను గడగడలాడించిన అసమాన యోధుడు, వీరాధివీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈరోజు సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కరీంనగర్ లోని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల పాలిట ఆశాదీపంగా సమసమాజ స్థాపన సాధనకు నిర్విరామంగా కృషి చేసి తన ప్రాణాలనే పణంగా పెట్టిన దేశభక్తుడిగా సర్వాయి పాపన్న ను బండి సంజయ్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పిటిసి, కరీంనగర్

**గణపతి నవరాత్రులు**

గణపతి నవరాత్రులు ఈనెల 27 నుంచి ప్రారంభం కాబోతున్న నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ మంటప నిర్వాహకులతో సమావేశాలు నిర్వహిస్తోంది. ఆన్ లైన్ లో గణపతి మంటపాల ఏర్పాటుకు, నిమజ్జన ఊరేగింపుకు అనుమతి తీసుకోవాలని, ప్రతి మంటపం లోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొంది. డీజేల స్థానంలో సంప్రదాయ కళాకారులతో కార్యక్రమాలు నిర్వహించి వారిని ప్రోత్సహించాలని, సామరస్యపూర్వక వాతావరణంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని పోలీస్ శాఖ సూచించింది.

డెస్క్

**NVSS PRABHAKAR**

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధి చేసిన వ్యాఖ్యల పట్ల బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే NVSS

ప్రభాకర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశ చరిత్రపై రాహుల్ గాంధికి ఏ మాత్రం అవగాహన లేదని, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ విద్వేషపూరితమైన వ్యాఖ్యలను ఆయన చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధి తాతా, దివంగత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ సైతం 1963, జనవరి 26న గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో భారత్, చైనా యుద్ధంలో ఆర్ఎస్ఎస్ చేసిన నిస్వార్ధ సేవలను అభినందించారని గుర్తు చేశారు. అలాగే, మహాత్మా గాంధి, అంబేద్కర్, అటల్ బీహారి వాజ్ పేయ్, ప్రణబ్ ముఖర్జీ వంటి ఎందరో నేతలు ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాలు పంచుకుని, క్రమశిక్షణాయుతమైన సంస్థగా అభివర్ణించారని ఆయన పేర్కొన్నారు.

డెస్క్

**హైకోర్ట్ న్యాయమూర్తి**

మధ్య వర్తిత్వం, రాజీ ధోరణి ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల కోర్టులపై గణనీయంగా భారం తగ్గుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సామ్ కోషి పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ న్యాయ సేవా సంస్థలు న్యాయవాదులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మధ్య వర్తిత్వం ద్వారా ఇరువైపుల నుండి వివాదాలు సత్వరం పరిష్కారమై ఎంతో సమయం, డబ్బు ఆదా అవుతాయని - తద్వారా వారి మధ్య శాంతి, సామరస్యం  ఏర్పడుతాయని ఆయన అన్నారు. న్యాయవాదులు మధ్య వర్తిత్వం చేయడానికి తగిన మెలకువలను నేర్చుకుని కేసుల సంఖ్య తగ్గించాలని అన్నారు.

**బైట్ ... హైకోర్టు న్యాయమూర్తి సామ్ కోషి**

పిటిసి, వరంగల్

**గణేష్ ఉత్సవాలు – సిరిసిల్ల**

ప్రజలు శాంతియుత వాతావరణంలో సంప్రదాయరిత్యా గణపతి నవరాత్రులు నిర్వహించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పేర్కొన్నారు. తెలంగాణ

రాష్ట్ర పోలీస్ వెబ్ సైట్ లో గణేష్ విగ్రహాల ఏర్పాట్లు, ఊరేగింపులకు అనుమతి కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామరస్యపూర్వకంగా ఈ వేడుకలు జరుపుకోవాలని ఆయన తెలియజేశారు.

పిటిసి, సిరిసిల్ల

**ముఖ్యమంత్రి పర్యటన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఈనెల 21వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షిస్తున్నారు.

—పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**రైతుభీమా పథకం - జనగామ**

రైతులకు అకాల మరణం సంభవించినప్పుడు రైతు బీమా పథకం ద్వారా ప్రభుత్వం ఆయా రైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఈ పథకం కింద జనగాం జిల్లాల్లో 1 లక్షా 27 వేల 418 మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని ఆయన వెల్లడించారు. జీవిత బీమా కవరేజ్ ను అందించడం ద్వారా మరణించిన రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని, 18 ఏళ్ల నుంచి 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులని కలెక్టర్ తెలియజేశారు.

పిటిసి, జనగాం

**వాతావరణం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వల్ల రాగల 24 గంటల్లో భద్రాద్రీ కొత్తగూడెం, మహబూబూబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి వరంగల్, కామారెడ్డి, మెదక్, ఉమ్మడి నల్గొండ, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. అలాగే హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల పరిధిలో అక్కడక్కడా భారీ వర్షాలకు అవకాశం ఉందని పేర్కొంది.

ప్రెస్ నోట్

**ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

యాదగిరిగుట్ట దివ్యక్షేత్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం అనేక ప్రణాళికలు రూపొందిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట లోని పురపాలక సంఘం కార్యాలయం నుంచి పాత గుట్ట వరకు బీటీ రోడ్డు, డ్రైనేజి పనులను ఆయన ఈరోజు ప్రారంభించారు.

పిటిసి, యాదాద్రీ భువనగిరి

**ఖైరతాబాద్ మహాగణేష్**

ఖైరతాబాద్ మహాగణేష్ రూపకల్పన తుది దశకు చేరుకుంది.    ఈనెల 27 వినాయక చవితి రోజున 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి పేరిట గణేశ విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు. మరో వారంలో ఈ పనులు పూర్తికానున్నాయి.

డెస్క్